

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

గురువారం, 16.04. 2026

## కొండగట్టు అంజన్న నిత్యాన్నదానానికి

# రూ. 80 వేల విరాళం



మల్యాల, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర):

వేములవాడ వాస్తవ్యులు అమరగొండ కిషన్ దంపతులు కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు, తదుపరి భక్తులకు ఉచిత అన్నదానం చేయుట గురించి రూ 80 వెయిలు ఆలయ ఏ ఈ ఓ హరిహర నాథ్ కు అందజేశారు, ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ మరియు తదితరులు పాల్గొన్నారు




## నాణ్యత విశ్వాసం సేవలతో వినియోగదారుల గుండెల్లో నాగార్జున డెయిరీ ప్రత్యేక స్థానం

కరీంనగర్, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 15

కరీంనగర్ పట్టణం మరో అభివృద్ధి మైలురాయిని సాక్ష్యంగా నిలిచింది .ప్రముఖ పాల సంస్థ నాగార్జున డెయిరీ ఆధ్వర్యంలో కిసాన్ నగర్, రేకుర్తి, కమాన్ ప్రాంతాల్లో ఒకేరోజు మూడు నూతన పార్లర్లను అత్యంత వైభవంగా ప్రారంభించారు.ఈ విశిష్ట కార్యక్రమానికి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ రావు,సీఈవో కృష్ణ ప్రసాద్ ప్రధాన అతి థులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి పార్లర్లను ప్రారంభించారు. కరీంనగర్ డివిజన్ సేల్స్ మేనేజర్ నోముల పరశురామ్ గౌడ్,స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, వ్యాపారవేత్తలు,పెద్ద సంఖ్యలో విని యోగదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకను మరింత శోభా యమానం చేశారు.ఇరవై సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో నాగార్జున డెయిరీ నాణ్యత,విశ్వాసం,సేవలతో వినియోగదారుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది.గ్రామీణ రైతులకు బలమైన ఆధారం,పట్టణ వినియోగదారులకు విశ్వసనీయ బ్రాండ్ గా ఎదిగిన ఈ సంస్థ,ఇప్పుడు మరింత విస్తరణ దిశగా ముందుకు సాగుతోంది.ఈ మూడు నూతన పార్లర్ల ప్రారంభంతో కరీంనగర్ ప్రజలకు తాజా,నాణ్యమైన పాల ఉత్ప త్తులు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయి. భవిష్యత్తులో మరిన్ని విస్తరణలు చేపట్టి, సేవల పరిధిని విస్తరించాలనే సంకల్పాన్ని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.వినియోగదారుల నమ్మకానికి,నాణ్యతకు మారుపేరుగా నాగార్జున డెయిరీ పాలు,పాలఉత్పత్తులు,రైస్ నిలు స్తున్నాయని,అందరికీ అందుబాటులో ఉండే విధంగా పార్లలను ప్రారంభిస్తున్నట్లు నాగార్జున డెయిరీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరు ప్రభాకర్ రావు తెలిపారు.నాగార్జున డెయిరీ కరీంనగర్ ఏరియా మార్కె టింగ్ ప్రతినిధులు అనిల్,శేఖర్,వంశీ జగన్,తదితరులు పాల్గొన్నారు




# కరీంనగర్ రోల్ మోడల్ గా నిలవాలి

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశాలు పకడ్బందీగా నిర్వహించాలి..
- అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి..
- కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 15

జిల్లాలో నిర్వహించనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశాలను అత్యంత పకడ్బందీగా, ప్రజా పాలన ప్రతిబింబించేలా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదే శించారు. ఈ సమావేశాలు చారిత్రాత్మకంగా నిలిచేలా సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె సూచించారు.ఈ నెల 16వ తేదీ గురువారం మండల స్థాయిలో జరిగే సమావేశాల నేపథ్యంలో బుధవారం సాయంత్రం జిల్లా స్థాయి అధికారులతో పాటు ఎంపీడీవోలు, ఎంఈఓలు, ఎంపీవోలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల స్థాయి సమావేశాలను విజయవంతం చేయడానికి పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొ న్నారు. సంక్షేమ పథకాల వారీగా లబ్ధిదారుల వివ రాలను వెల్లడించాలని సూచించారు. రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహిళలకు రుణాలు, కార్పొరేషన్ల ద్వారా అందించిన రుణాలు, మహాలక్ష్మి పథకం, సన్నబియ్యం పంపిణీ వంటి అంశాలపై ప్రత్యే కంగా వివరించాలన్నారు. మండలాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధి కారులను ఆదేశించారు. విద్య, వైద్యం, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, రైతు సంక్షేమం వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచి ంచారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్య క్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా చేపట్టిందని, అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. అదేవిధంగా, రోడ్డు భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “అరైవ్ అలైవ్” కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములు చేయాలని, ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించాలని సూచించారు. జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలబెట్టే విధంగా సమావేశాలను నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ లక్ష్యాలకు అను గుణంగా బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీపీఓ జగదీశ్వర్, ఇన్‌చార్జి సీపీఓ రామ్ దత్తారెడ్డి, డీఎంహెచ్వో వెంకట రమణ, జెడ్పీ సీఈఓ శ్రీనివాస్, డీఎస్ఓ నర్సింగరావు, డీఆర్డీఓ శ్రీధర్, సంక్షేమ అధికారి సరస్వతి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
గురువారం, 16.04. 2026



## ఈ నెల 17న కొండగట్టు అంజన్న హుండీ లెక్కింపు

మల్యాల, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర):
జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం (కొండగట్టు) హుండీలను ఈ నెల 17-04-2026 (శుక్రవారం) రోజున లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. అంజనా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు

## లంబడిపల్లిలో బిజెపి శ్రేణుల ఉత్సాహం
## మండల నాయకులకు ఘన సన్మానం



మల్యాల, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర):
మల్యాల మండలం లంబాడిపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి అధ్యక్షులు మరియు కార్యకర్తలు కలిసి మండల ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి గౌడ్ ని మరియు మండల కార్యదర్శి కట్ల జ్యోతి ని, మండల కార్యవర్గ సభ్యులు బల్కం లక్ష్మణ్, దూస మహేష్ ని ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతానికి వాళ్ళు చేస్తున్న కృషిని కొనియాడుతూ శాలువా మరియు పూలమాలలతో ఈ గౌరవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. పార్టీకి బూత్ స్థాయి అధ్యక్షులే అసలైన బలమని, ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేయాలని కోరారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై బిజెపి నిరంతరం పోరాడుతుందని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ స్థాయి అధ్యక్షులు మామిడి నాగరాజు, అలువాల మధు, దూస శేఖర్ కొమ్మనవేణి నాగరాజ్, వేముల సాగర్, సీనియర్ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# రుడా' హామీ ఉత్తుత్తిదేనా ?




**రామగుండం రియల్ ఆవేదన**
**ప్రణాళికలు ఏవి? ప్రగతి ఎక్కడ?**
**హామీల గూడు.. నెరవేరని 'రుడా'**
**నగరం విస్తరిస్తోంది..**
**కానీ ప్లానింగ్ ఎక్కడ?**
**జీవో కోసం 'చకోర'**
**పక్షుల్లా రామగుండం వాసులు**
**కార్పొరేషన్ కాదు..**
**అథారిటీ కావాలని నగరవాసుల గళం**

**రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర**

రామగుండం పారిశ్రామిక ప్రాంత వాసుల చిరకాల స్వప్నం 'రుడా' (రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) అటకెక్కినదా? 'రుడా'.. ఆశల ముసాయిదాకు మోక్షమెన్నడు? అనే మిలియన్ డాలర్ల ప్రశ్నల ప్రస్తుతం మేధావులు, ప్రజలను తెలుస్తున్న హాట్ టాపిక్. రామగుండం.. కేవలం బొగ్గు గనులు, విద్యుత్ కేంద్రాల అడ్డా మాత్రమే కాదు, శరవేగంగా విస్తరిస్తున్న ఒక మహా నగరం. ఈ నగరాన్ని పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేసేందుకు రామగుండం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తామన్న ప్రకటన వెలువడి ఏళ్లు గడుస్తున్నా, పరిస్థితి మాత్రం వేచి చూసే ధోరణి లోనే ఉంది.

**ఫైళ్లకే పరిమితమైన ముసాయిదా!**

రుడా ఏర్పాటుకు సంబంధించి ప్రాథమిక కసరత్తు పూర్తయినట్లు గతంలోనే వార్తలు వచ్చాయి. రామగుండం కార్పొరేషన్ సహా చుట్టుపక్కల ఉన్న మున్సిపాలిటీలు, మండలాలను కలుపుతూ ఒక బృహత్తర ప్రణాళిక (డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్) సిద్ధం చేసినట్లు అప్పటి అనధికార సమాచారం. అది క్షేత్రస్థాయిలో అడుగు పెట్టడం లేదు. ప్రభుత్వ ఉత్తర్వులు (జీ.ఓ.) ఎప్పుడు?లి అధికారిక జీవో కోసం ప్రజలు 'వేయి కళ్ళతో' ఎదురుచూస్తున్నారు. రాజకీయ సమీకరణలు మారుతున్నా, 'రుడా' ఫైలు మాత్రం దుమ్ము పడుతూనే ఉంది.

**ప్రజాప్రతినిధుల హామీలు.. నీటి మూటలేనా?**

ఎన్నికల సమయంలో ప్రతి వేదిక మీద వినిపించే ప్రధాన నినాదం "రుడా తీసుకొస్తాం.. నగరాన్ని సుందరీకరిస్తాం". కానీ గెలిచిన తర్వాత ఆ హామీల తీవ్రత తగ్గుతోందన్న విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. నగరం గజిబిజిగా పెరుగుతోంది. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న కాస్తలో కాస్త మెరుగు అవుతూ ఉంది. రుడా వస్తేనే నిధులు వస్తాయి, ప్లానింగ్ వస్తుంది. నాయకులు ఎన్నికలప్పుడు చెప్పిన మాటలు ఇప్పుడు ఏమయ్యాయి?"

**స్థానిక నివాసి, పార్టీ నాయకుల ఆవేదన.**

**రుడా లేకపోతే నష్టమేంటి?**

**ఒక నగరం 'అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ' పరిధిలోకి రాకపోతే కలిగే ప్రధాన ఇబ్బందులు ఇవే: 1.లినిధుల కొరత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రత్యేక అర్బన్ గ్రాంట్లు అందవు. 2. లిఅక్రమ లేఅవుట్లులి ప్లానింగ్ లేకపోవడంతో వెంచర్లు ఇష్టారాజ్యంగా వెలుస్తున్నాయి. 3. లిమౌలిక సదుపాయాలు ట్రాఫిక్ ఐలాండ్స్, పార్కులు, రోడ్ల విస్తరణ వంటి పనులు నత్తనడకన సాగుతాయి.**

**ఇకనైనా కదలిక వస్తుందా**

పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యాన్ని భరిస్తూ, దేశానికి వెలుగులు పంచుతున్న రామగుండం ప్రజలకు కావాల్సింది కలల నగరం. ఆ కల సాకారం కావాలంటే 'రుడా' ఫైలుకు మోక్షం కలగాల్సిందే. అటకెక్కిన ముసాయిదాను కిందికి దించి, ప్రభుత్వం జీవో విడుదల చేయాలని పారిశ్రామిక ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఇకనైనా స్పందిస్తారో.. లేక 'రుడా'ను కేవలం ఒక ఎన్నికల నినాదంగానే మిగిల్చేస్తారో వేచి చూడాలి

## కొండగట్టులో పోషకాహార జాతర: తల్లులకు అవగాహన.. చిన్నారులకు అక్షర అభ్యాసం

**మల్యాల, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర):**

మల్యాల మండలం కొండగట్టులో చిన్నారుల ఎదుగుదలలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుందని, తల్లులు స్థానికంగా దొరికే పోషక విలువలున్న ఆహారాన్ని పిల్లలకు అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పవిత్ర అన్నారు. బుధవారం కొండగట్టులో 'పోషణ పక్షం' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేసే బాలమృతంతో రకరకాల రుచికరమైన పిండి పదార్థాలను తయారు చేయడంపై తల్లులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ.. చిరుధాన్యాలు మరియు పెరటి తోటల్లో పండే ఆకుకూరలు, కూరగాయలతో రక్తహీనతను తరిమికొట్టవచ్చని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చిన్నారులకు సామూహిక అక్షర అభ్యాసం నిర్వహించి విద్యాబుద్ధుల వైపు మళ్లించారు.? ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శోభారాణి, గంగా, మమత, పద్మ, శారద, ఆశా వర్కర్లు పద్మ, లత, గ్రామ సంఘం సీఏ సుమలత, వీఓ అధ్యక్షురాలు మరియు తల్లులు పాల్గొన్నారు



ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
గురువారం, 16.04. 2026

# రాజధానిలో మహిళా రిజర్వేషన్ విజయోత్సవం

**మెరిసిన రామగుండం 'నారీ శక్తి' సంధ్యారాణి**
**పార్లమెంట్ సాక్షిగా మహిళా గెలుపు**
**మైదానంలో బీజేపీ సంధ్యక్క పరుగు**

రామగుండం ప్రతినిధి:
ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర)



దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అలమరిచి, అటకెక్కించిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపజేసి, మన భారత ప్రధాని నరేంద్ర మోదీ మహిళా లోకానికి ఒక గొప్ప కానుక ఇచ్చారు అని రామగుండం బీజేపీ నేత కందుల సంధ్యారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన నారీ శక్తి అభియాన్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఆమె మీడియాతో మాట్లాడారు. ఇది కేవలం బిల్లు కాదు.. ఇది మన ఆత్మగౌరవం.ఇది మహిళా సాధికారతకు నిదర్శనం అని ప్రశంసించారు. రామగుండం నుంచి హైదరాబాద్ దాకా మహిళలంతా ఒకటే మాట మీద ఉన్నారు. అక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖల మీద లేఖలు రాస్తూ కాలక్షేపం చేస్తున్నారు తప్ప, మహిళల అభివృద్ధికి చేసిందేమీ లేదు అని విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కుట్ర రాజకీయాలే చేస్తుంది అని మహిళలను కేవలం ఓటు బ్యాంకులాగే చూసింది తప్ప, చట్టసభల్లో మనకు చోటు కల్పించాలని ఎప్పుడూ అనుకోలేదు అని ఆరోపించారు. కానీ ఈరోజు పరిస్థితి మారింది. బీజేపీ అధికారంలోకి వచ్చాక మహిళా శక్తి ఏమిటో ప్రపంచానికి తెలిసింది. ఈ బైక్ ర్యాలీలో కనిపిస్తున్న ఈ ఉత్సాహం చూస్తుంటే అర్థమవుతోంది.. రాబోయే రోజుల్లో మహిళలే ఈ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తారు. మోదీ నాయకత్వంలో, రామ్ చందర్ రావు మార్గనిర్దేశంలో మనమంతా ఏకమై, ఈ కుట్ర రాజకీయాలను తిప్పికొట్టాలి అని పిలుపునిచ్చారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం నీతిమాలిన రాజకీయాలు పక్కన పెట్టి, మహిళా సంక్షేమంపై దృష్టి పెట్టాలి. లేకపోతే మహిళా లోకం మీకు బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు

# నాన్నా.. నా కోసం హెల్మెట్ పెట్టుకోండి

**భావోద్వేగ లేఖలతో రోడ్డు భద్రతపై అవగాహన**
**హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాంతకం**
**స్కూల్ బస్సులు, ఆటోలపై ప్రత్యేక డ్రైవ్**
**ఎస్.హెచ్.ఓ. ఇంద్రసేనారెడ్డి**

రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర)






గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, ప్రజలకు రోడ్డు భద్రతపై వినూత్నంగా అవగాహన కల్పించారు. "అరైవ్ – అలైవ్" కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థులు తమ తండ్రులకు "ప్రియమైన నాన్నా.. మా కోసం హెల్మెట్ ధరించు" అంటూ భావోద్వేగంతో కూడిన పోస్ట్ కార్డ్ లేఖలు రాసి ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా ప్రధాన చౌరస్తాల్లో మానవహారాలు నిర్వహించి హెల్మెట్ ధారణ, సీట్ బెల్ట్ వినియోగం, సురక్షితంగా రోడ్డు దాటే విధానాలపై అవగాహన కల్పించడమే కాకుండా, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు చేపట్టారు. ముఖ్యంగా ఆటోలలో ఓవర్ లోడ్, మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక తనిఖీలు చేసి చలాన్లు విధించారు. పాఠశాల వాహనాల్లో సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలించవద్దని హెచ్చరిస్తూ, పిల్లల భద్రత దృష్ట్యా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నియమాలు పాటించడం ద్వారానే ప్రాణాలను కాపాడుకోవచ్చని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఎస్ఐలు రమేష్, అనూష, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం లో పోషణ పక్షం కార్యక్రమం

జగిత్యాల ఆర్ సి ఏప్రిల్ 15(విజన్ ఆంధ్ర )

గణేష్ నగర్ అంగన్వాడీ కేంద్రం లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా 0-3సంవత్సరాల పిల్లల యొక్క మెదడు అభివృద్ధి మరియుపిల్లలు మైలురాళ్లు చేరుకోవడం పట్ల తల్లిదండ్రులుకు అవగాహన కలిపించండం జరిగింది. అలాగే స్పెషల్ గ్రోత్



మానిటరింగ్ డ్రైవ్ లో భాగంగా 0-6సంవత్సరాల పిల్లల బరువులు ఎత్తులు చూడడం జరిగింది. పోషక విలువలు కలిగిన ఆహరం మిల్లెట్స్, ఆకుకూరలు, పండ్లుతినాలని, పిల్లలకు జంక్ ఫుడ్ తినిపియ్యొద్దు అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి వార్డ్ కౌన్సిలర్ పంబాల సుజాత రాము . అంగన్వాడీ టీచర్ హారిక. ఏ. న్. మ్ రజిత ఆశా మీనా తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాల్ రావు.**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్-15(విజన్ ఆంధ్ర)

హైదరాబాద్‌లోని శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా టెక్నికల్ శిక్షణా సంస్థలో 2026-2027 విద్యా సంవత్సరానికి గానూ పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ బాలికలు, పాక్షిక అనాథలు (తల్లి లేదా తండ్రిని కోల్పోయిన వారు), నిరుపేద బాలికలు, అక్రమ రవాణాకు గురైన బాధితులు, దివ్యాంగ బాలికలు, పదవ తరగతి పూర్తి చేసిన అర్హులైన బాలికలు ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా ప్రవేశం పొందవచ్చని పేర్కొన్నారు.డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ ఢ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ ఢ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ సెమీ కండక్టర్ టెక్నాలజీ, డిప్లొమా ఇన్ ల్యాండ్ స్కేప్ 3 సంవత్సరాల కోర్సులు అందుబాటులో ఉన్నాయని, కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు (అనాథలకు మినహాయింపు), మరణ ధ్రువీకరణ పత్రం ( అనాథలకు మాత్రమే ), బోనఫైడ్, స్టడీ సర్టిఫికేట్లు, 2పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో తమ దరఖాస్తులను సంబంధిత ధ్రువపత్రాలతో జతచేసి మే 25 లోపు పెద్దపల్లి పట్టణంలోని కోర్టు సమీపం లోని బాల రక్ష భవన్ కార్యాలయం నందు సమర్పించాలని, ఎంపికైన విద్యార్థినులకు ఉచిత విద్య, వసతి కల్పించబడుతుందని, పూర్తి వివరాలకు 9966676181, 6300398362 నంబర్లను సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## రైజింగ్ రామగుండం మనందరి లక్ష్యం

**శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్**



రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర)

రామగుండం నగరాన్ని రైజింగ్ రామగుండంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. బుధవారం 9వ డివిజన్‌లో మేయర్ మహంకాళి స్వామితో కలిసి పర్యటించిన ఆయన, దశాబ్ద కాలంగా నిలిచిపోయిన నాలాల పూడికతీత పనులను యుద్ధప్రతిపాదికన చేపడుతున్నట్లు వెల్లడించారు. వర్షాకాలంలో వరద ముప్పు, దుర్గంధం నుండి ప్రజలకు విముక్తి కలిగించేలా త్వరలోనే పూర్తిస్థాయి కాంక్రీట్ కాలువల నిర్మాణం చేపడతామని, నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ, ప్రజలు కాలువల్లో చెత్త వేయకుండా మునిసిపల్ సిబ్బందికి సహకరించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వినోభా నగర్, రెల్లి వాడ ప్రాంతాల్లోని మురుగు కాలువల పూడికతీత పనులను వారు దగ్గరుండి పర్యవేక్షించి, సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ నుండి గల్లీల వరకు పర్యటిస్తూ పిచ్చి చెట్లు, పొదల తొలగింపునకు చర్యలు తీసుకున్న ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నగరం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల సామాజిక బాధ్యత ఎంతో కీలకమని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
గురువారం, 16.04. 2026



## పీఎం శ్రీ ఎం.పి పి.ఎస్ పొతారంలో ఘనంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్

**కథలాపూర్ ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర)**

స్థానిక పీఎం శ్రీ ఎం.పీపీ.ఎస్ పొతారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థుల చే హర్యానా సాంస్కృతిక నృత్యాలు పాటలు ప్రదర్శించబడ్డాయి, తెలంగాణ హర్యానా సంస్కృతులను, ఆహార పదార్థాలు వేషధారణ నృత్యాలు పండుగలు చారిత్రక కట్టడాలు ముఖ్యమైన ప్రముఖుల యొక్క అంశాలు పిల్లలచే ప్రదర్శించబడ్డాయి,కార్యక్రమాలను అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థుల్లో చిన్నతనం నుండే భిన్నత్వంలో ఏకత్వం పై అవగాహన కల్పించేందుకు, సంప్రదాయాలను గౌరవిస్తూ విద్యార్థులలో ఐక్యత భావాన్ని పెంపొందించేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి శ్రీ లొకిని శ్రీనివాస్ అలాగే గ్రామ సర్పంచ్ శ్రీమతి ధర్మపురి స్వప్న జలంధర్ ,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి పులి శిరీష హరిప్రసాద్ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు జరగడం అభినందనీయం,పిల్లలు చక్కగా తెలంగాణ హర్యానా సాంస్కృతిక సాంప్రదాయాలు వేషధారణను వివరించడం వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుంది" అని, వేషధారణ చాలా బాగుందని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే చిన్నారులకు ఉచితంగా దుస్తులు అల్పాహారం భోజనాలు పుస్తకాలు అందిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచాలని కోరారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఇలాంటి విభిన్నమైన కార్యక్రమాలు పిల్లల్లో పాఠశాల పట్ల ఇష్టాన్ని పెంచుతాయని తెలిపారు, పాఠశాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ పిల్లలు చక్కటి ప్రదర్శనలు ఇచ్చారని భిన్నత్వం లో ఏకత్వం లాంటి భావన చిన్నప్పటినుండే అలవడుతుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అన్నారపు నరసయ్య, వార్డు సభ్యులు,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ కిషన్ రావు ఎస్ ఎం సి మాజీ చైర్మెన్ శ్రీ పులి హరిప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస,ఉపాధ్యాయ బృందం, సిబ్బంది,గ్రామ పెద్దలు విద్యార్థులు గ్రామ వి ఓ ఏ లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయత సమ్మేళనం

కథలాపూర్ ఏప్రిల్ 15(విజన్ ఆంధ్ర )



మండలం లోని గంభీర్ పూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 1996-97లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ విరామం తరువాత కలుసు కోవడంతో అల నాటి మధురానుభూతులను గుర్తుచేసుకున్నారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడానికి దూర ప్రాంతాలనుంచి తరలివచ్చారు.విద్యార్థి దశలో గురువులతో మెలిగిన సందర్భాలను తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు

# ఆర్టిజన్ల కష్టాలపై కన్నెర్ర

**వ్యాల్ల హరీష్ రెడ్డి**



**రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర)**

రామగుండం పరిధిలోని మల్యాలపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో గత వారం రోజులుగా విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మెకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాణాలకు తెగించి ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ల న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వారిని రెగ్యులర్ చేయడంతో పాటు పర్మనెంట్ ఉద్యోగులతో సమానంగా అన్ని రకాల బెనిఫిట్స్, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వం వీరి సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసిందని గుర్తు చేస్తూ, ప్రస్తుతం అధికారంలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తమ హామీలను విస్మరించి కార్మికులను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని హితవు పలికారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఆర్టిజన్ల కష్టాలను తీర్చాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి ఎండీ జాహిద్ పాషా, బూరుగు వంశీకృష్ణ, అల్లీ గణేష్, నడిపెల్లి సాయి, నూతి రాజకుమార్ మరియు జేఏసీ నాయకులు, పెద్దసంఖ్యలో ఆర్టిజన్లు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు

# మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి

**జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి**



**కథలాపూర్ ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర)**

మండల కేంద్రంలో జరుగుతున్న కొనుగోలు కేంద్రాన్ని బుధవారం బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి సందర్శించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అనేక రోజులుగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వేగవంతంగా కొనుగోలు చేయాలని కోరుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అరకొరగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటివరకు మండల కేంద్రంలో కొనుగోలు ఎక్కువగా కొనుగోలు చేయలేదు,కేవలం రెండు లారీల మొక్కజొన్నలు మాత్రమే కొనుగోలు చేయడం జరిగింది. రైతులు అనేక కష్టాల తో మొక్కజొన్న పంటను పండిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం మార్చి నెలలో మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయవలసి ఉండే, కానీ ఆలస్యం కావడం వల్ల రైతులు ఇతర వ్యాపారులకు మరియు దళారులకు మొక్కజొన్న అమ్ముకోవడం ఏర్పడింది,దాదాపు 18 00 రూపాయలకు మాత్రమే మొక్కజొన్న విక్రయించగా, కానీ కేంద్ర ప్రభుత్వం ఎమ్ఎస్పీ ధర 2400 ఉండగా దాదాపు రైతు ఎకరానికి 15000 నుండి 20వేల రూపాయలు నష్టపోవడం, ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని వానాకాలంలో నవంబర్ నెల నుండి డిసెంబర్ నెల వరకు మరియు వేసవికాలంలో మార్చి నెల నుండి మే నెల వరకు మొక్కజొన్న కొనుగోలులను మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.రానున్న రోజుల్లో వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి ఎలాంటి కటింగు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతులతో కలిసి భారీ ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి, రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ నాయకులు గాంధారి శ్రీనివాస్,ప్రసాద్,కాసోజు ప్రతాప్, మహేష్, తెడ్డుమహేష్,జీవన్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు

## జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ లో రోడ్డు భద్రత పై అరైవ్-అలైవ్ అవగాహన కార్యక్రమం

**జగిత్యాల, ఆర్ సి ఏప్రిల్ 15,(విజన్ ఆంధ్ర )**




జగిత్యాల పట్టణం లోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీలో విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడానికి అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు . ఈ కార్య క్రమంలో టౌన్ ఎస్ఐ సుప్రియ, ఎంవీఐ ప్రమీల, ఐఆర్డీఏ అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసం గించారు. పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.వారు తమ ప్రసంగంలో ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, రోడ్డు భద్రతా చర్యలు మరియు బాధ్యతాయుత ప్రవర్తన గురించి వివరించారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, పాదచారుల భద్రత వంటి అంశాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాల్లో స్కూల్ జోన్ బోర్డులు ఏర్పాటు చేసి, వాహనదారులు వేగాన్ని తగ్గించి జాగ్రత్తగా ప్రయా ణించాలనే సందేశాన్ని అందించారు. అదేవిధంగా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు మరియు రోడ్డు భద్రతపై అవగాహనను అభివృద్ధి చేయడానికి వ్యాస రచన (ఎస్సయ్ రైటింగ్ ) పోటీలు నిర్వహించారు . విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు రోడ్డు భద్రతపై మంచి అవగాహన పొందడంతో పాటు, బాధ్యతాయుత పౌరులుగా మారేందుకు ప్రేరణ పొందారు. విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు రోడ్డు భద్రత, ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే విధంగా లేఖా రచన కార్యక్రమం కూడా నిర్వహించబడింది. ఈ లేఖల్లో విద్యార్థులులిట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలి. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్/సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలి. మితమైన వేగంతోనే వాహనం నడపాలి.మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదు.ప్రమాదం జరిగినప్పుడు వెంటనే సహాయం కోసం అత్యవసర సేవలకు సమాచారం ఇవ్వాలి.గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించే చర్యలు తీసుకోవాలి. అనే ముఖ్యమైన సూచనలను తమ తల్లిదండ్రులకు లేఖ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మాత్రమే కాకుండా తల్లిదండ్రులలో కూడా రోడ్డు భద్రతపై అవగాహన పెరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రీ గ్రాడ్యుయేషన్ డే ఫేర్వెల్ పార్టీ



జగిత్యాల, ఏప్రిల్ 15,(విజన్ ఆంధ్ర )

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామం లోని యంపిపిఎస్ నందు యూకేజీ పూర్తి చేసిన విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించుకున్నారు. అనంతరం ఐదవ తరగతి పూర్తి చేసిన వారికి నాలుగో తరగతి విద్యార్థులచే ఫేర్వెల్ పార్టీ ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు.సమావేశంలో ప్రధానోపాధ్యాయులు సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు పిల్లల్ని చేర్పించాలని అని కొరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఎస్సై చేతుల మీదుగా బడిబాట పోస్టర్ ఆవిష్కరించారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. అదేవిధంగా పేరెంట్స్ అందరు కూడా తమ పిల్లల నడవడికపై ఒక కన్నేసి ఉంచాలని వారిని సక్రమమైన మార్గంలో నడిపే బాధ్యత తీసుకోవాలని కోరారు చివరగా పాఠశాల విద్యార్థులతో అధికారులు అందరూ కలిసి నెల పై కూర్చొని సహపంక్తి భోజనం చేసి కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మీనరసయ్య,మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీధర్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ గుయ్య అంజన్న,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.సురేందర్, మేడిపల్లి మండల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ హమీద్, భూమ రెడ్డి, తోటి తిరుపతి రెడ్డి , డాక్టర్ మురళి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ కప్ విజేతగా నిలిచిన పోతుగల్ యువకులు

## - సేవా కార్యక్రమంతో ప్రశంసలు

**విజన్ ఆంధ్ర, ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో నిర్వహించిన కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో పోతుగల్ గ్రామ యువకుల జట్టు అద్భుత ప్రదర్శనతో విజయం సాధించి కప్‌ను సొంతం చేసుకుంది.ఉత్కంఠభరితంగా సాగిన ఈ ఫైనల్ మ్యాచ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఫైనల్ విజయం అనంతరం అందుకున్న బహుమతి నగదును పోతుగల్ యువకులు సామాజిక సేవ కోసం వినియోగించడం విశేషంగా నిలిచింది. గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు సహాయం చేయాలని సంకల్పించిన జట్టు సభ్యులు, దాని నర్సింలు కుటుంబానికి ఒక క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. అలాగే కోత్వాల్ లక్ష్మి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించి తమ సేవా భావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు యువకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు కూడా యువకుల సేవా దృక్పథాన్ని అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.ముస్తాబాద్ మండలంలో విజయం సాధించి, పోతుగల్ గ్రామానికి గౌరవం తీసుకొచ్చిన ఈ యువకులు క్రీడల్లోనే కాకుండా సామాజిక సేవలో కూడా ఆదర్శంగా నిలుస్తున్నారు.యువతలో సేవా భావం పెంపొందించడం ఎంతో అవసరమని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు

# రహదారుల భద్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



**-ఎస్సై అనిల్ కుమార్**

విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 15 :

విద్యార్థిని విద్యార్థులు రహదారుల భద్రతపై అవగాహన కలిగి ఉండాలని మల్లాపూర్ ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అరవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రహదారుల భద్రతపై వ్యాసరచన, లేక రాసే పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో 150 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలు వాహనాలు పట్ల అవగాహన కలిగి ఉండడంతో భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాని అన్నారు. రహదారుల విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల, తల్లిదండ్రులు దృష్టికి ఎలా తీసుకువెళ్లాలని అవగాహన కల్పించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ నర్సింగారావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లిలో ఏప్రిల్ 17న భారీ ఉద్యోగ మేళా

**=జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్-15(విజన్ ఆంధ్ర)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 17 న ప్రత్యేక జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి బస్టాండ్ సమీపంలోని టాస్క్ సెంటర్‌లో ఈ డ్రైవ్ జరుగనుంది.డిప్లొమా, ఐటీఐ, ఎంబీఏ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు కాగా, ఏజే సొల్యూషన్, వార్క్స్ ఈవీ మోటార్స్, మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొని ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయి.ఆసక్తి గల అభ్యర్థులు రెండు సెట్ల తాజా రెజ్యూమ్‌లతో పాటు ఫార్మల్ డ్రెస్‌లో సమయానికి ముందుగానే హాజరుకావాలని అధికారులు సూచించారు. అర్హులైన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు

# ప్రమాదాలపై అప్రమత్తత అవసరం




**కరీంనగర్ మెడికవర్ వైద్యుల వెల్లడి**

**గోదావరిఖని ఏప్రిల్-15(విజన్ ఆంధ్ర)**

రోడ్డు ట్రాఫిక్, బొగ్గుగనుల ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ మెడికవర్ వైద్యులు సూచించారు. ప్రమాదం తర్వాత తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తూ, ఈ సమయంలో సరైన ఆసుపత్రికి రోగిని తరలిస్తే ప్రాణాపాయం గణనీయంగా తగ్గుతుందని తెలిపారు.బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోన్యూరోసర్జన్ డా. రాజీవ్‌రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్ డా. రాకేశ్, ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యుడు డా.సత్యనారాయణ మాట్లాడుతూ సింగరేణి ప్రాంతాల్లో గనుల ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వేగవంతమైన చికిత్స అత్యంత కీలకమని పేర్కొన్నారు.హెల్మెట్ ధరించకపోవడం వల్ల తలకు గాయాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రమాదం వెంటనే సీటీ స్కాన్ ద్వారా అంతర్గత గాయాలను గుర్తించడం అవసరమని తెలిపారు. పాలీట్రామా కేసుల్లో నిపుణుల సమన్వయం అవసరమని, అన్ని విభాగాల వైద్యులు అందుబాటులో ఉన్న ఆసుపత్రిలో చికిత్స ఉత్తమంగా ఉంటుందని చెప్పారు.చిన్న గాయాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య చికిత్స పొందాలని, స్పృహ కోల్పోయిన రోగుల సంరక్షణలో ఎమర్జెన్సీ విభాగం కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు సూచించారు.మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, బొంగోని హరీష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా సమాఖ్య ద్వారా లర్నింగ్, వన్ స్టాప్ ఫెసిలిటి సెంటర్ అభివృద్ధి పై కార్యాచరణ

**-స్టేట్ సెర్ప్ సీనియర్ మేనేజర్ డి. కల్పన**




**జగిత్యాల, ఏప్రిల్15,(విజన్ ఆంధ్ర )**

తెలంగాణ రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్యల ద్వారా స్వశక్తి సంఘాల సభ్యులకు లర్నింగ్,వన్ స్టాప్ ఫెసిలిటి సెంటర్ అభివృద్ధి పై జిల్లా సమాఖ్య సభ్యులు,జిల్లా సెర్ప్ సిబ్బంది తో సమీక్ష సమావేశాన్ని స్టేట్ సెర్ప్ స్టేట్ సెర్ప్ సీనియర్ మేనేజర్ డి. కల్పన జిల్లా డి. ఆర్. డి.ఓ కార్యాలయం లో నిర్వహించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ధరూర్ క్యాంప్ లో నిర్మిస్తున్న జిల్లా సమాఖ్య కార్యాలయ సముదయాన్ని జిల్లా డి ఆర్ డి ఓ యం.రఘువరణ్,ఈ ఈ పి ఆర్ లక్ష్మణరావు ,అడిషనల్ డి ఆర్ డి ఓ పి. సునీత తో కలిసి పరిశీలించారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలల్లో మహిళా శక్తి భవనాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసి నిర్మాణాలు చేయడం జరుగుతుందని,ఈ భవనాల వలన మహిళా సంఘాలకు వివిధ శిక్షణ లు ఇవ్వడం, వారికీ ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఉపయోగపడుతాయని అన్నారు.తర్వాత జిల్లా సమావేశం మందిరంలో ప్రత్యేక సమావేశం లో జిల్లాలోని ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న ఉత్తమ యూనిట్ నిర్వహకులతో ముఖాముఖీ కార్యక్రమం లో ఆయా యూనిట్ల పనీతిరు, వారి అనుభవాలు, వారికీ ఇంకా కావాలసిన శిక్షణ లు, సదుపాయాలు తదితర అంశాలను అడిగి తెలుసుకొన్నారు.సెర్ప్ ద్వారా ఆయా జిల్లాలో సభ్యుల నుండి అనుభవాలు, సలహాలు, సూచనలు సేకరించడం జరుగుతుందని, జిల్లా కార్యాలయ సిబ్బంది తో మాట్లాడుతు ఆయా వింగ్ లకు కావాల్సిన శిక్షణ లు, సదుపాయాల పై అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా డిపియం లు రమేష్, నారాయణ, నాగేశ్వర్ రావ్, జిల్లా ఏపీఎం లు గంగాధర్, చక్రవర్తి,త్రివేణి,హుస్సేన్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరోజన, కార్యదర్శి ఆమనీ, కోశాధికారి హరిత, సీ. సీ. సత్యనారాయణ, ఆయా యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి విడుదలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి..

**జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్.**



పెద్దపల్లి,జిల్లా ప్రతినిధి ఏప్రిల్-15(విజన్ ఆంధ్ర)

తెలంగాణ ప్రభుత్వ నీటి పారుదల శాఖ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కాకతీయ కాలువ ద్వారా డి-83, డి-86 కాలువలకు సాగునీటిని విడు దల చేసినట్లు జిల్లా నీటిపారుదల అధికారి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి సీజన్‌కు సంబంధించి ఇది 8వ మరియు చివరి విడతగా ఏప్రిల్ 15 నుంచి ఐదు రోజుల పాటు నీటి సరఫరా కొనసాగుతుంది.రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని,మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణరావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక కృషితో ముఖ్యంగా మొక్కజొన్న, ఆలస్యంగా వేసిన వరి పంటలను కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.కాలువల చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా ఇరిగేషన్ సిబ్బంది పర్యవేక్షణలో ఉంటారని, రైతులు నీటిని పొదుపుగా వినియోగించి సిబ్బందికి సహకరించాలని అధికారులు సూచించారు.




## ఇంటర్మీడియట్ ఫలితాల్లో కోట రెజోనెన్స్ విద్యార్థుల హవా..!

**విద్యార్థులను అభినందించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కొత్తపల్లి ఏప్రిల్ 15, విజన్ ఆంధ్ర :

బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రకటించిన 2026 ప్రథమ మరియు ద్వితీయ ఫలితాల్లో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోట ఇన్స్టిట్యూట్ వారి రెజోనెన్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడం గర్వకారణమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. బుధవారం రేకుర్తి లోని కెపిఎస్ హైస్కూల్లో ఏర్పాటుచేసిన అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనతి కాలంలోనే కార్పొరేట్ కళాశాలలను తలదన్నేలా గ్రామీణ ప్రాంతం నుండి మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలనె ఉద్దేశంతో ఉత్తమ పౌరులుగా తయారు చేయాలనే సంకల్పంతో కోట విద్యాసంస్థలను స్థాపించిన చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మాట్లాడుతూ పరిసర ప్రాంతం విద్యార్థులు ఎక్కడికో వెళ్లకుండా స్మార్ట్ క్లాస్ విద్యా విధానం ద్వారా స్థానికంగా మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో కోట విద్యాసంస్థలను స్థాపించి తొలి ప్రయత్నం లోనే రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధ్యాపక బృందం ఇచ్చిన ప్రోత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని సంచలనాలు నమోదు చేస్తామని ఆశభావం వ్యక్తం చేశారు. ఎంపీసీ విభాగంలో ప్రథమ సంవత్సరం రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించిన గాలి సౌమ్యశ్రీ 469, ద్వితీయ సంవత్సరం కే. సహన శ్రీ 995 , ద్వితీయ సంవత్సరం బైపీసీలో జి. రోషిని 993, బైపిసి ప్రథమ సంవత్సరంలో పి. శరణ్య438 లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ట్రస్మా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు లు పూల గుచ్చం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో అవినీతి తిమింగలం

**లంచం తీసుకుంటూ చిక్కిన మునిసిపాలిటీ ఏఈ**

విజన్ ఆంధ్ర, హుజురాబాద్ ( ఏప్రిల్ 15)



కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మున్సి పాలిటీలో అవినీతి ఘటన వెలుగులోకి వచ్చింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ నుసుం సుధాకర్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. బుధవారం హుజూరాబాద్ ఆర్టీసీ డిపో చౌరస్తా వద్ద కాంట్రాక్టర్ నుంచి రూ.50,000 లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా కరీంనగర్ ఏసీబీ అధికారులు అతడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన వర్షపు నీటి కాలువ పనులకు సంబంధించిన మెజర్‌మెంట్ బుక్ (ఎంబీ) నమోదు చేసి తుది బిల్లును ప్రాసెస్ చేయడానికి లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధిత కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారు పక్కా ప్రణాళికతో నిందితుడి వద్ద నుంచి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఈ మేరకు నిందితుడిని అరెస్ట్ చేసి కరీంనగర్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా గోప్యంగా ఉంచినట్లు అధికారులు తెలిపారు. అలాగే లంచం డిమాండ్ చేసే ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఏసీబీ సూచించింది.

## జమ్మికుంట పట్టణంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ దయాగ్నసిస్ సెంటర్స్ లో తనిఖీలు .



విజన్ ఆంధ్ర జమ్మికుంట .(ఏప్రిల్ 15)

డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ జమ్మికుంట పట్టణంలోని మెగా డయాగ్నసిస్ సెంటర్ మరియు లోటస్ డయాగ్నసిస్ సెంటర్ ను తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ లో భాగంగా సెంటర్ నిర్వాహకులకు పి సి పి ఎన్ డి టి ఆక్టును (గర్భధారణకు ముందు మరియు ప్రసవపూర్వ నిర్ధారణ పద్ధతులు లింగ ఎంపిక నిషేధం చట్టం, 1994.) పకడ్బందీగా అమలు చేయాలని రికార్డులను ఫారం ఎఫ్ లో పొందుపరచాలని, ఒకవేళ రికార్డులు ఫారం ఎఫ్ లో పొందుపరచకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి మీద పిసి పి ఎన్ డి టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని,డయాగ్నిసిస్ సెంటర్ కు వచ్చే పేషెంట్స్ కు సరైన సౌకర్యాలు కల్పించాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, సూపర్వైజర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 18న తెలంగాణ ఉద్యమకారుల సదస్సు


ముత్తారం,ఏప్రిల్ 15(విజన్ ఆంధ్ర)



ఈ నెల 18న హైదరాబాద్ లోని తార్నాకలో డా.చీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ సదస్సుకు ముత్తారం మండలం కు చెందిన ఉద్యమకారులు భారీగా తరలిరావాలని ఉద్యమ కారుల మండల అధ్యక్షులు బండారి సుధాకర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ కారుల సదస్సుకు ముఖ్య అతిధిగా రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ విజయశాంతి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.సదస్సులో ఉద్యమకారులకు శుభవార్త ప్రకటించే అవకాశముందని ఆయన అన్నారు. ఉద్యమ కారులు ఈ కార్యక్రమశీ లో పాల్గోని విజయవంతం చేయాలని సూచించారు. అదే విదంగా సోషల్ మీడియా ద్వారా సదస్సును విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.

## చెట్టు నుంచి పడి యువకుడికి గాయాలు

**సహాయం కోసం ఎదురుచూపు**



ముత్తారం,ఏప్రిల్ 15(విజన్ ఆంధ్ర)

మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన కలవేన కిరణ్ శనివారం ప్రమాదవశాత్తూ చెట్టు నుంచి కింద పడిపడి తీవ్రంగా గాయ పడ్డాడు. చింత చెట్టు ఎక్కి చింతకాయలు తెంపుతుండగా కాళ్ల జారి కిందపడినట్లు సమాచారం.ఈ ఘటనలో అతనికి రెండు చేతులు,రెండు కాళ్లు విరిగాయి.గాయపడిన కిరణ్‌ను కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని కేపిఆర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉండడంతో దాతలు సహాయం చేయాలని అతని భార్య కలవేన సంధ్య, ఇద్దరు కుమారులు కోరు తున్నారు. సహాయం చేయదలచిన వారు ఫోన్ పే నంబర్: 8790792809 ద్వారా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక

గురువారం, 16.04. 2026

## రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత

**ఏసీపీ మాధవి**



విజన్ ఆంధ్ర జమ్మికుంట.( ఏప్రిల్ 15)

రోడ్డు ప్రమాదాలను నివారించడం మన అందరి బాధ్యత అని ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హుజరాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి తెలిపారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్ సర్కిల్లో మానవహారం నిర్వహించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు తమ ద్విచక్ర వాహనంపై వెళ్తున్నప్పుడు హెల్మెట్ ఉపయోగించుకోవాలని మొబైల్ ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం చేయకూడదని సూచించారు. అంతేకాకుండా కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని అప్పుడే ప్రమాదాలు జరిగినప్పుడు సురక్షితంగా బయట పడతామని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని మీ కుటుంబ సభ్యులు ఇంట్లో నుండి బయటకు వెళ్ళేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని వారికి సూచించాలని విద్యార్థులకు తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై జమ్మికుంట ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏసీపీ మాధవి పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రతి విద్యార్థి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఈ విషయంలో పిల్లలందరూ కూడా తమ తల్లిదండ్రులకు పలు సూచనలు చేస్తూ సురక్షితమైన ప్రయాణం గురించి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ వెంకటేశ్వర్లు ఐలయ్య ఫిజికల్ డైరెక్టర్ శ్రీలత తో పాటు పలువురు ఉపాధ్యాయులు ఫ్రెండ్స్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సేవలందించడమే ఆలయ ఫౌండేషన్ లక్ష్యం



కరీంనగర్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 15.

పేద ప్రజలకు అవసరమైన విద్య, వైద్య సదుపాయాలకు సంబంధించిన సేవ లందించడమే ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి మార్గదర్శనం లో నడుస్తున్న ఆలయ ఫౌండేషన్ లక్ష్యమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సభ్యులు తీట్ల రమేష్ బాబు పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన నక్క మొండయ్య భార్య లక్మి కి గతంలో అనారోగ్యం వల్ల శస్త్ర చికిత్స ద్వారా మోకాలు పై వరకు తొలగించారు. ఆలయ ఫౌండేషన్ సిఈఓ కీర్తి నాగార్జున ద్వారా హైదరాబాద్ కు వెళ్లిన లక్ష్మికి ఇటీవల కృత్రిమ కాలు అమర్చడం జరిగింది.బుధవారం మొగిలిపాలెం వచ్చిన సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సల కోసం నరహరి బసంత్ నగర్ లో పెద్ద ఆసుపత్రి కట్టించినట్లు తెలిపారు. ఉన్నత చదువులతో పాటుగా ఉపాధి కల్పన లో పెద్ద, పెద్ద కార్పొరేటు కంపెనీ ల ద్వారా ఉద్యోగ అవకాశాలకోసం క్యాంప్ లు కూడా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.కృత్రిమ కాలు అమర్చడం కోసంభాధితుల పక్షాన ఫౌండేషన్ ను సంప్రదించిన మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావ్ మరియు న్యాయవాది బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి లకు ధన్యవాదములు తెలిపారు. సర్పంచ్ తాట్ల తిరుపతి,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,వార్డు సభ్యులు చెన్నబోయిన రవి,పాశం రాఘవరెడ్డి, ఎల్కపల్లి స్వామి, జక్కుల శ్రీనివాస్, జనార్ధన్ రావు,రవికుమార్, వరుణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి ఫస్ట్ మార్కులు కరీంనగర్ లోని

# కోట రెజోనెన్స్ విద్యార్థులకు రావడం గర్వకారణం




**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

కరీంనగర్ (విజన్ ఆంధ్ర)ఏప్రిల్ 15

కరీంనగర్ లోని కోట ఇన్స్టిట్యూట్ వారి రెజోనెన్స్ జూనియర్ కాలేజ్ కరీంనగర్ కు ఇంటర్ ఫలితాల ద్వారా రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చి పెట్టిందని ఇది కరీంనగర్ కు గర్వకారణమని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు కరీంనగర్ లోని రేకుర్తి లో గల కెపిఎస్ హైస్కూల్లో కోట రెజోనెన్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి ఫస్ట్ మార్కులు వచ్చిన సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు కరీంనగర్లో అనతి కాలంలోనే కార్పొరేట్ కళాశాలలను తలదన్నేలా గ్రామీణ ప్రాంతం నుండి మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలనె ఉద్దేశంతో ఉత్తమ పౌరులుగా తయారు చేయాలనే సంకల్పంతో కోట విద్యాసంస్థలను స్థాపించిన చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు ప్రపంచంలో చదువును మించిన ఆయుధం లేదని కష్టపడి చదువుకున్న వారే ఉన్నత స్థానాలలో ఉన్నారని కోట విద్యాసంస్థలు భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆకాంక్షించారు మరో అతిథి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన అంజిరెడ్డి కరీంనగర్ కు రాష్ట్రస్థాయిలో కీర్తి తీసుకురావడం మనందరికీ గర్వకారణం అన్నారు ఫలితాలు రావడానికి ఇంకా టైం పడతది అనుకున్నా ఒక యజ్ఞంలా కృషిచేసి తొందరలోనే ఫలితం వచ్చేలా కృషిచేసిన డాక్టర్ డి అంజిరెడ్డి ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయి పరంపర కొనసాగించాలని కోరారు కోట ఇన్స్టిట్యూట్ అనేది ఇప్పుడు కరీంనగర్లో బ్రాండ్ ఇమేజ్ గా మారిందని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు రాబోయే రోజుల్లో నెంబర్ వన్ గా కరీంనగర్ను తీర్చిదిద్దాలనే దానికి కోట విద్యాసంస్థలు బాటలు వేశాయని అన్నారు మరో అతిథి ట్రస్మ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి యొక్క క్రమశిక్షణ అతనిని బ్రాండ్ ఇమేజ్కు దగ్గరగా తీసుకు వెళ్లిందని అన్నారు కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులు ఎక్కడికో వెళ్లకుండా స్మార్ట్ క్లాస్ విద్యా విధానం ద్వారా స్థానికంగానే మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో కోట విద్యాసంస్థలను స్థాపించి తొలి ప్రయత్నం లోనే రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధ్యాపక బృందం ఇచ్చిన ప్రోత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని సంచలనాలు నమోదు చేస్తామని డాక్టర్ డి అంజిరెడ్డి అన్నారు రాష్ట్రస్థాయిలో ఫస్ట్ మార్క్ సాధించిన ప్రథమ సంవత్సరం ఎంపీసీలో గాలి సౌమ్యశ్రీ 469, ద్వితీయ సంవత్సరం కే సహన శ్రీ 995 , ద్వితీయ సంవత్సరం బైపీసీలోజి రోషిని 993 , బైపిసి ప్రథమ సంవత్సరంలో పి శరణ్య438 లను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ట్రస్మా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు లు అందించి పూల గుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుల పరామర్శ

కరీంనగర్,(విజన్ ఆంధ్ర).ఏప్రిల్15:

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి తల్లి బతుకమ్మ అనారోగ్యంతో ఇటీవల ఖమ్మంలో మృతిచెందగా, వారి కుటుంబాన్ని పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, కార్పొరేటర్ వాసాల రమేష్, రాష్ట్ర పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు మెతుకు సత్యం, రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ వల్లాల క్రిష్ణహరి తో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు స్వర్గం నర్సయ్య మంగళవారం ఖమ్మంలోని వారి నివాసానికి వెళ్లి బుధవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి మృతి పద్మశాలి సమాజానికి తీరనిలోటని వారన్నారు.



ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
గురువారం, 16.04. 2026



## అరైవ్ అలైవ్ "విద్యార్థులకు రహదారి భద్రత" పై అవగాహన

మేడిపల్లి/ భీమారశీ, ఏప్రిల్ 15

( విజన్ ఆంధ్ర ) : పోరుమల్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అరైవ్ అలైవ్ "విద్యార్థులకు రహదారి భద్రత" పై మేడిపల్లి ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు హెల్మెట్ వినియోగం, రోడ్డు దాటే విధానం, ఇతర రహదారి భద్రత నియమాలపై ప్రదర్శనలు ఇచ్చి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలను నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సుమారు 50 మంది పిల్లలు తమ తల్లిదండ్రులకు హెల్మెట్ వినియోగం, రోడ్డు భద్రతపై లేఖలను రాశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నర్సయ్య, జెడ్పిహెచ్ఎస్ హెడ్మాస్టర్ కరుణ, ఎంపీపీఎస్ హెడ్మాస్టర్ సురేందర్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ హమీద్, సర్పంచ్ అంజన్న, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పోషణ పక్వాడ కార్యక్రమం



మేడిపల్లి/ భీమారశీ, ఏప్రిల్ 15

మేడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐసిడిఎస్, సిడిపిఓ మమత ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి గ్రామ సర్పంచ్ మకిలి దాసు ముఖ్యఅతిథిగా పాల్గొన్నాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపాడు. ఈ కార్యక్రమంలో శ్రీమంతం, అన్న ప్రసన్న నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ 2018లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ పక్వాడ కార్యక్రమం భారతదేశ జనాభా ఆరోగ్యమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మునీందర్, ఆర్ ఐ ప్రవీణ్, ఐకెపిసిసి శ్రీనివాస్, వివో ఏ భార్గవి, అంగన్వాడి సూపర్వైజర్ లు షైనీ, భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, శారద, నర్మద, స్వప్న, గీతా రాణి, బాలింతలు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## డైరీ ఆవిష్కరణ

మేడిపల్లి / భీమారం, ఏప్రిల్ 15 ( విజన్ ఆంధ్ర ) మేడిపల్లి మండల కేంద్రంలోని రైతువేదిక లో జగిత్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం 2026 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడిపల్లి ఎం.పి.డి.ఓ గంగాధర్, భీమారం ఎం.పి.డి.ఓ నీరజ ముఖ్య అతిథులుగా పాల్గొని డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ సభ్యుల పరామర్శ



మెట్పల్లి, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర):

కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి మృతి పట్ల టి యు డబ్ల్యూ జే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. గత ఐదు రోజుల క్రితం వారి తల్లి మరణించగా, బుధవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్, ప్రెస్ క్లబ్ సభ్యులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, సంయుక్త కార్యదర్శి పింజరి శివకుమార్, కార్యవర్గ సభ్యులు మహేందర్ ,బొల్లం రాజు, కుర్ర రాజేందర్, హైమద్, రఫీ హులా, సభ్యులు అమ్ముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## మార్గం గంగాధర్ సేవలు మరువలేనివి

**కోరుట్ల ఎమ్మెల్యే డా: కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర):

విద్యా సేవలలో అపారమైన కృషి చేసి వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన మార్గం గంగాధర్ ఉద్యోగ విరమణ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన,కోరుట్ల ఎమ్మెల్యే డా,సంజయ్ జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము గార్లు మాట్లాడుతూ, మార్గం గంగాధర్ ఉపాధ్యాయ జీవితంలో చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, విద్యార్థుల పట్ల చూపిన ప్రేమ ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. వారి సేవలు విద్యా రంగంలో మరువలేనివిగా నిలిచిపోతాయని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి, పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన గంగాధర్ అనేకమందికి ప్రేరణగా నిలిచారని అన్నారు. సమావేశంలో టి జి యు యస్ తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు బోయినపల్లి ప్రసాద్ రావు, కె,రాజేశం,యు. టి. ఎఫ్ శ్యామ్ సుందర్,టి పి ఆర్ టి యు నర్సింగ్ రావు, విజయ భాస్కర్,మండల విద్యాధికారులు కనకతార,బండారి మధు, ప్రధానోపాధ్యాయులు మేకల చంద్ర శేఖర్,శ్రీనివాస్ రెడ్డి,భూక్యా మోహన్,గ్రామ సర్పంచ్ కట లక్ష్మి శ్రీధర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అడపా రాజు,ఉప సర్పంచ్ ఏపూరి రచన రాజ్ కుమార్,మాజీ ఎంపిటిసి నోముల గంగాధర్,దగ్గుల గంగా ప్రసాద్ లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## ఖుతుబోద్దీన్ పాషా, అజీమ్ కుటుంబాలకు జిల్లా ఐజేయు అధ్యకుడి పరామర్శ

మెట్పల్లి, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర):

కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ ల తల్లి మృతి పట్ల టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు. గత ఐదు రోజుల క్రితం వారి తల్లి మరణించగా, బుధవారం ఐ జేయు అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు జిల్లా కార్యవర్గ సభ్యులు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న వారు, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఐ జేయు జనరల్ సెక్రెటరీ సంపూర్ణ చారి, క్యాషియర్ వేణు గోపాల్ మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్,, జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, కార్యవర్గ సభ్యులు మహేందర్, సభ్యులు గణేష్, 20 వార్డు కౌన్సిలర్ మాసుల ప్రవీణ్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల నివారణకే పరిష్కార వేదికలు



రాయికల్, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర):

వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకే మండలాల వారీగా పరిష్కార వేదికలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ సి.జి.ఆర్.ఎఫ్ చైర్పర్సన్ ఎరుకల నారాయణ తెలిపారు.జగిత్యాల రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని వడ్డేలింగాపూర్, రాయికల్, సారంగాపూర్, బీర్పూర్ సెక్షన్లకు చెందిన వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం బుధవారం వడ్డేలింగాపూర్ సబ్ స్టేషన్లో వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సి.జి.ఆర్.ఎఫ్ సభ్యులు సలంద్ర రామకృష్ణ, శేర్ల సత్య నారాయణ, మర్రిపెల్లి, రాజాగౌడ్, ఎస్ఈ సుదర్శనం, డీఈఈ గంగారాం, ఎస్ఏఓ శ్రీనివాస్, ఏడిఈ సింధూర్ శర్మ, ఏఏఓ శంకర్, ఏఇ రాజేశం, సబ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య, లైన్మెన్ ఆంజనేయులు, విద్యుత్ సిబ్బంది మరియు వినియోగదారులు పాల్గొన్నారు

## అవగాహన కార్యక్రమం



వేములవాడ ఆర్ సి ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర)

వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి గ్రామంలో ఇటుక బట్టీల వద్ద పనిచేసే కార్మికుల కోసం మత్తు పదార్థాల వినియోగం, మానసిక ఆరోగ్యం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డా. ప్రవీణ్ మరియు హన్మాజిపేట వైద్యాధికారి డా. దివ్య సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ప్రవీణ్ మాట్లాడుతూ మద్యం, గంజాయి, పొగాకు వంటి మత్తు పదార్థాల వాడకం ఆరోగ్యానికి హానికరమని, ఇవి శారీరక మరియు మానసిక సమస్యలకు దారి తీస్తాయని తెలిపారు. ముఖ్యంగా కార్మికులు వీటికి దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని సూచించారు. డా. దివ్య మాట్లాడుతూ ప్రతిరోజు జీవితంలో మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, ఒత్తిడిని తగ్గించుకోవడానికి సరైన నిద్ర, సమతుల ఆహారం, కుటుంబ సభ్యులతో సమయం గడపడం అవసరమని చెప్పారు. అవసరమైతే వైద్యుల సలహా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు అవగాహన పొందుతూ మత్తు పదార్థాల వినియోగాన్ని తగ్గించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రెడ్డివేని పరుశురాములు, మరియు ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


## మై భారత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు



వేములవాడ ఆర్సి, ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర)

అగ్రహారం జేఎన్టీయూ కళాశాలలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా మై భారత్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు ఎలక్ట్రీషియన్ మరియు ఎస్సై రైటింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మై భారత్ వాలంటీర్ గంగిపల్లి స్వామి కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతిగా దేశ గమనాన్ని మార్చిన అంబేద్కర్ విజ్ఞానానికి, పోరాటానికి నిలువెత్తు రూపమని పేర్కొన్నారు. సమాజంలోని అసమానతలను రూపుమాపి ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. అంబేద్కర్ ఆశయాలను గౌరవిస్తూ అట్టడుగు వర్గాలకు అభివృద్ధి ఫలాలను అందిస్తూ నవ భారత నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని, అంబేద్కర్ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పుష్పలత, ప్రణీత, పూసల సంతోష్, నవదీప్, రజినీకాంత్, అజిన్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ఆపాలని తహసిల్దార్ కు వినతి



విజన్ ఆంధ్ర,హుజురాబాద్ (ఏప్రిల్ 15)

హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గత24 రోజులుగా వేస్ట్ టు ఎనర్జీ పవర్ రైట్ నిర్మాణ రద్దు కొరకై నిరవధిక దీక్ష కొనసాగిస్తున్న అఖిలపక్ష జేఏసీ మద్దతుగా ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలంలోని 20 గ్రాముల ఉపసర్పంచులు అందరూ వేస్ట్ టు ఎనర్జీ పవర్ ప్లాంట్ రద్దు కొరకై మద్దతుగా సంఘీభావం తెలుపుతూ ఒక్కరోజు దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వన్నాల శివాజీ మాట్లాడుతూ..వేస్ట్ టు ఎనర్జీ పవర్ ప్లాంట్ డంపింగ్ యార్డ్ రద్దు అయ్యేంతవరకు మేమంతా ఉప సర్పంచ్ గా ఉప సర్పంచ్ల అందరు మండలంలోని అన్ని గ్రామాల ఉపసర్పంచులు ఏక స్తులమై మా వంతు కృషిగా ప్రభుత్వానికి శాంతియుతంగా పై అధికారులకు ఈ జటిలమైన సమస్యని తెలిపి డంపింగ్ యార్డ్ రద్దయ్యేంత వరకు పోరాటం చేస్తామని తెలుపుతున్నాము. డంపింగ్ యార్డ్ రద్దు అయ్యేంత వరకు పోరాటం చేస్తామని తెలుపు తున్నాము. అలాగే మద్దతుగా మండలంలోని ఉప సర్పంచులు మంద సతీష్, శనిగరపు ఐలయ్య, గీసిడి శైలజామా, మహేందర్ రెడ్డి, బండి రాజు, బండి నరేష్, జనగామ రాజేశ్వరరావు, ఇప్పలపల్లి రామకృష్ణ, గిన్నారపు మహేందర్, బొల్లవేణి అజయ్, ఆవుల రాజకుమార్, నేరెళ్ల శ్రీనివాస్, జడల అశోక్ కుమార్, ఆవుల సంపత్, కాశిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నారాయణరెడ్డి, బిక్షపతి, జాలి బలరాం రెడ్డి, పంజాల రాజు, సుధాకర్ లతో పాటు అఖిల పక్ష జేఏసీ సభ్యులు జనార్ధన్, సందేల వెంకన్న, హనుమంత రావు, జైపాల్ రెడ్డి, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కొండల్ రెడ్డి, కాట్రపల్లి మాజీ సర్పంచ్ తొగరు బిక్షపతి, పాల్గొని మద్దతు తెలిపి స్థానిక తహసిల్దార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది

# షార్ట్ సర్క్యూట్ తో చేతికొచ్చిన మొక్కజొన్న పంట దగ్ధం.

**విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగిందన్న స్థానికులు**



విజన్ ఆంధ్ర చిగురుమామిడి :(ఏప్రిల్ 15)

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో చేతికొచ్చిన మొక్కజొన్న పంట దగ్ధంమైన ఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే నవాబుపేట గ్రామానికి చెందిన బొల్లి సంపత్ తండ్రి లింగయ్య అనే రైతు వ్యవసాయ భూమి పక్కన ఉన్న వేరొక రైతు వ్యవసాయ భూమిలో నిర్మించిన కోళ్ల ఫారం కోసం బొల్లి సంపత్ వ్యవసాయ భూమిలో నుండి విద్యుత్ సరఫరా కరెంట్ తీగలను ఏర్పాటు చేశారు.కానీ అవి నామమాత్రంగానే కర్రల సాయంతో భూమి కి దగ్గరగా ఏర్పాటు చేశారు.బుధవారం మధ్యాహ్నం దాదాపు ఒంటిగంట సమయంలో సంపత్ వ్యవసాయ భూమిలో నుండి ఏర్పాటు చేసిన విద్యుత్ తీగల రాపిడితో నిప్పు రవ్వలు ఏర్పడి మొక్కజొన్న పంటపై పడడంతో పంట కాలిపోయింది.ఈ విషయాన్ని సర్పంచ్ కి చెప్పగా ఫైర్ ఇంజన్ కి సమాచారం అందించి కలుతాన్న పంటని అర్పడం జరిగిందని రైతు సంపత్ తెలిపారు.అలాగే రైతు సంబంధిత అధికారులకు సమాచారం అందించారు.అప్పటికే పంట ఎండి కోతకు వచ్చిన దశలో వుండడంతో పూర్తిగా కాలిపోయింది.అయితే గతంలోనే పలు మార్లు విద్యుత్ శాఖ అధికారులకు కరెంటు తీగల సమస్య చెప్పినప్పటికీ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని తద్వారా ఇప్పుడు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం జరిగి పంట నష్టపోయామని రైతు తల్లిదండ్రులు లింగయ్య-లక్ష్మి బోరున విలపిస్తున్నారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నష్టపోయిన తమను ఆదుకోవాలని కోరుతున్నారు. సంఘటన స్థలాన్ని గ్రామ జి పీ ఓ శ్రీనివాస్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, చేతికి వచ్చినపంట కరెంటు ప్రమాదం వలన క బూడిద అవ్వడం పట్ల గ్రామస్తులు రైతుకు అండగా ఉండి ప్రభుత్వం రైతుకు తగు నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు

# ఏర్దండ్డిలో డా. లింబాద్రి కుటుంబానికి సానుభూతి తెలిపిన మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 15**
**( విజన్ ఆంధ్ర )**

బ్రహీంపట్నం మండలం ఏర్దండ్డి గ్రామానికి చెందిన డా. లింబాద్రి ఇటీవల మరణించగా, ఆయన కుటుంబ సభ్యులను మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మృతుడి కుమారులను, కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, వెంకటగిరి, కల్లెడ గంగాధర్, బైండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాలు,భద్రతపై అవగాహన

**చిగురుమామిడి ఎస్.ఐ పృథ్వీధర్ గౌడ్**



విజన్ ఆంధ్ర :చిగురుమామిడి (ఏప్రిల్ 15)

వాహనదారులు,యువత వాహనాలు నడిపే క్రమంలో తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని చిగురుమామిడి ఎస్.ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని డార్విన్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్-అలీవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నియమాలు,రోడ్డు ప్రమాదాలు,వాటి నియంత్రణ,మైనర్ డ్రైవింగ్,అతి వేగం,రాంగ్ రూట్ డ్రైవింగ్,నిర్లక్ష్యపు డ్రైవింగ్,ట్రిపుల్ రైడ్, వితౌట్ సీటు బెల్ట్ అండ్ హెల్మెట్,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం వలన జరిగే అనర్థాలు,వాటి వలన చట్ట పరంగా ఎదుర్కొనే చర్యలను గురించి వివరించారు.ఈ సందర్భంగా వేర్ హెల్మెట్ డాడ్ బై వన్ ఫర్ మామ్ అండ్ మీ అను పోస్టర్ ను పాఠశాల విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డార్విన్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ సమ్మిరెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలను కాపాడుకోవాలి:సీఐ సదాకర్



రాయికల్, ఏప్రిల్ 16 (విజన్ ఆంధ్ర):


రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని జగిత్యాల రూరల్ సీఐ సదాకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం" సందర్భంగా బుధవారం మండలంలోని అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు జరిగింది.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ సదాకర్ మాట్లాడుతూ, విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతి వేగం ప్రమాదాలకు దారి తీస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యానికి చేరుకోవడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.మండల విద్యాధికారి (ఎంఈఓ) రాఘవులు మాట్లాడుతూ, విద్యార్థులు తాము తెలుసుకున్న రోడ్డు భద్రత నియమాలను తల్లిదండ్రులు, సమాజంలోని ఇతరులకు తెలియజేసి సామాజిక బాధ్యతను చాటాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కిరణ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు సామాజిక స్పృహ పెంపొందించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయికల్ ఎస్సై సుధీర్ రావు, గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి-వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
గురువారం, 16.04. 2026

# కబ్జా కోరల్లో అల్లీపూర్ ప్రభుత్వ భూములు

**అల్లిపూర్ నీలంకుంట చెరువు,**
**ఉప్పర్ నూతి కనుమరుగయ్యి పోతుదా?**
**ఒకప్పుడు ఉప్పర్ నూతి 6 గుంటల ప్రభుత్వ ల్యాండ్**
**ఇప్పుడు ఎన్ని గుంటలు?**
**నీలంకుంట (పిత్తిరి కుంట)**
**మత్తడి పర్రె దాకా ఇప్పుడు విస్తరణం ఎంత?**
**తేల్చాల్సిన అల్లీపూర్ గ్రామపంచాయతీ అధికారులు.**
**మహిళా సంఘ భావానికి అల్లీపూర్ లో స్థలం కరువు**







**జగిత్యాల ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర )**

అల్లిపూర్ గ్రామానికి చెందిన కొన్ని ప్రభుత్వ భూములు వివాదములో నిలుస్తున్నాయి. వాటికి సరియైన రికార్డులు ఉన్న ప్రజల సౌకర్యార్థం నోచుకోలేకపోతున్నయి.నీలంకుంట చెరువు విస్తీర్ణంలో చాలావరకు తగ్గుదల కనబడుతుందని ప్రజల వాదన అల్లిపూర్ గ్రామం రాయికల్ మండలం లో మేజర్ గ్రమం గా ఉన్నందున రాబోయే రోజుల్లో మండల విస్తరణ క్రమంలో అల్లిపూర్ గ్రామం మండలం అవడానికి చాలా వరకు అవకాశాలు ఉన్నందున ఇప్పటికైనా ప్రభుత్వ భూములు కాపాడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. గ్రామంలోని రజక వాడలో ఉన్న ఉప్పర్ నూతీ స్థలం దాని గూర్చి తెలిసిన కొంతమంది వయోవృద్ధులు నూతి స్థలము ఒక్కప్పుడు పెద్దదిగా ఉన్నదని ప్రధాన కూడళ్ల వద్ద చర్చించుకుంటున్నారు. కానీ ఆ స్థలం చూస్తే ఇప్పుడు తక్కువగా కనిపిస్తుందని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. అసలు ఈ స్థలం అంతే ఉన్నదా లేదా కబ్జా గురైందా అనేది గ్రామ పంచాయితీ మరియు ప్రభుత్వ అధికారులు తేల్చాల్సి ఉందని గ్రామస్తులు యువత చర్చించుకుంటున్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ఉప్పర్ నూతిని గ్రామ పంచాయతీ కార్యదర్శి హద్దులు నిర్ణయించి ఆ భూమి గవర్నమెంట్ భూమి అని తేల్చడం తేల్చడం జరిగింది. కానీ ఇప్పుడు అల్లిపూర్ గ్రామం ఉప్పర్ నూతి సరిహద్దులు కనుమరుగైపోయాయి. అని గ్రామస్తులు అంటున్నారు. అలాగే గ్రామంలో ప్రభుత్వ స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నాయో ప్రభుత్వ అధికారులు గుర్తించి కంచి వేయాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే కబ్జాకోరుల్లోకి స్థలాలు వెళ్లే అవకాశం ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు. అల్లీపూర్ గ్రామం మండలం అయితే మండల అభివృద్ధిలో భాగంగా గ్రామంలోని ఉన్న స్థలాలు ఏదైనా ఆఫీసులకు గాని ఇంకా ఇతర అవసరాలకు ఉపయోగపడుతుందని యువత చర్చించుకుంటున్నారు. ఇప్పటికి అల్లిపూర్ గ్రామానికి సరియైన వసతులు లేకపోవడం గమనార్ధం. సరియైయినా పశుదవాఖాన, ఆయుర్వేద హాస్పిటల్, లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అల్లీపూర్ మేజర్ గ్రామం గా ఉండి మహిళమానులకు సంఘ భవనంకు నిధులు సంక్షన్ అయ్యిన స్థల సేకరణ లేక మహిళలు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే ప్రభుత్వ భూములను కాపాడాల్సిందిగా అల్లిపూర్ గ్రామస్తులు కోరుకుంటున్నారు అల్లీపూర్ గ్రామం మండలం అవడానికి సిద్ధంగా ఉండటం వలన ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నా వెలికి తీసే బాధ్యత మన అల్లీపూర్ పంచాయతీ అధికారులు పాలకవర్గం గ్రామంలో ఉన్న ప్రతీ ఒక్క పౌరుని బాధ్యత ఎందుకు అంటే మండలం అయితే ప్రభుత్వ ఆఫీసు లకు మరియు పోలీసు స్టేషన్ కి గాని ఇతర రెవెన్యూ శాఖ కు సంబంధించి మనకు భూమి అవసరం ఉంటుంది కావున ఈ పని మన పనిగా బావించి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరుకుంటున్నానేటి మనం కాపాడే భూములే రేపు భవిష్యతు తరాల ఆస్తులు దీనికి రెవెన్యూ అధికారులు సహకరించి మా అల్లిపూర్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను తీయగలరని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్ అల్లిపూర్ గ్రామంలొ ఉన్న ప్రభుత్వ భూములు చాలావరకు కబ్జాకు గురవుతున్నాయి. ఈ మధ్యకాలంలో 14వ వార్డులు రెండు ప్రభుత్వ భూములు కబ్జా కు గురవడం జరిగింది. నేను వార్డు మెంబర్గా గత మూడు పర్యాయాలు నన్ను వరుసగా అల్లిపూర్ గ్రామస్తులు ఎన్నుకుంటున్నారు. అల్లిపూర్ గ్రామంలో కబ్జాకు గురైన భూములలొ ఉన్న ఎంతటి వారినయినా ఉపేక్షించేది లేదు. నీలం కుంట చెరువు చాలా వరకు విస్తీర్ణం తగ్గుముఖం పట్టింది. దీనిపై గ్రామపంచాయతీ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. రోజా అల్లిపూర్ 14 వ వార్డు మెంబర్

## సీడ్స్ కార్పొరేషన్ విత్తనాలనే రైతులు వాడాలి





**తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి**
**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..**

జిల్లాలో రాబోయే వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు విత్తన కొరత లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని దీంతోపాటు నాణ్యమైన విత్తనాలను తమ సంస్థ ద్వారా అందిస్తామని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి పేర్కొన్నారు.వానా కాలం సీజన్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే అంశంపై బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో విత్తన డీలర్లు, సహకార సంఘాల సీఈఓలు, ఎఫ్‌పీఓలు, ఏఆర్ఎస్‌కే ప్రతినిధులతో చైర్మన్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో విత్తన సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.సీడ్స్ కార్పొరేషన్ కరీంనగర్ యూనిట్ రంగపేట నుంచి నాణ్యమైన విత్తనాలను ఉమ్మడి జిల్లా రైతులకు సరఫరా చేస్తామని తెలిపారు.

**రైతుల వద్దే ఉత్పత్తి..**

తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ పనితీరును చైర్మన్ అన్వేష్ రెడ్డి వివరించారు. మన రైతులు పండించిన విత్తనాలనే సేకరించి, వాటిని అధునాతన ల్యాబ్‌లలో పరీక్షించి, నాణ్యత నిర్ధారణ అయిన తర్వాతే తిరిగి రైతులకు సాగు కోసం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీలకు దీటుగా ప్రభుత్వ విత్తనాల నాణ్యత ఉంటుందని అన్వేష్ రెడ్డి గారు భరోసా ఇచ్చారు. రైతుల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా సంస్థ పనిచేస్తుందన్నారు. ప్రస్తుత సీజన్‌కు అవసరమైన వరి విత్తనాలు సమృద్ధిగా ఉన్నాయని వెల్లడించారు. ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న సన్నారకల్లో ప్రధానంగా బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 జేజీఎల్ 27356 రకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. దొడ్డు రకాల విషయానికి వస్తే కెఎన్ఎం 118, ఎమ్‌టియు 1010 రకాలను నిల్వ ఉంచినట్లు తెలిపారు. వీటితో పాటు భూసారాన్ని పెంచే పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుమును పిల్లిపెసర రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.డీలర్లు ఎట్టి పరిస్థితులో సంస్థ విత్తనాలు అమ్మాల్సిందే నని సూచించారు. కేవలం రాయితీపై ఇచ్చే విత్తనాల విక్రయానికే పరిమితం కాకుండా, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల విత్తనాలను విక్రయించాలని ఆదేశించారు. లైసెన్స్ ఉన్న ప్రతి డీలర్ తప్పనిసరిగా ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను తమ తమ దుకాణాల్లో అందు బాటులో ఉంచాలని ఆదేశించారు. వాటిపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ రైతులకు విక్రయించాలని సూచించారు.

**జిల్లాలో వరి సాగు విస్తీర్ణం**

సుమారు 2.8 లక్షల ఎకరాలు వ్యవసాయ అధికారులు అంచనా వేశారని తెలిపారు. సుమారు 60వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయని పేర్కొన్నారు. కనీసం 25 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను సంస్థ ద్వారా సరఫరా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గ్రామాల్లో మహిళా సంఘాలు ప్రభుత్వ విత్తనాలను విక్రయించేందుకు పెద్ద ఎత్తున సహకరించాలని కోరారు. “రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా రక్షణ కల్పించడంతో పాటు, నిజాయితీగా వ్యాపారం చేసే డీలర్ల హక్కులను నూతన విత్తన చట్టం కాపాడుతుంది” అని ఆయన పేర్కొన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి అటు రైతులు సంస్థ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. గ్రామ గ్రామానా ప్రభుత్వ విత్తనాల విక్రయానికి ప్రత్యేక ప్రణాళిక..గ్రామ గ్రామానా ప్రభుత్వ విత్తనాలను రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు చేసేలా ప్రత్యేక ప్రణాళిక రచిస్తున్నామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ఇందుకోసం స్వశక్తి మహిళా సంఘాలు వ్యవసాయ అధికారులు పంచాయతీ కార్యదర్శుల సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. ప్రభుత్వ విత్తనాల విక్రయం పై విస్తృతంగా గ్రామ గ్రామానా మార్కెటింగ్ నిర్వహించి పెద్ద ఎత్తున కొనుగోలు చేసేలా రైతులను అప్రమత్తం చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విత్తనాలను రైతులు కొనుగోలు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. త్వరలో జిల్లా స్థాయిలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి ప్రభుత్వ విత్తనాల విక్రయం పై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మోసపూరిత ప్రకటనల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డిఓ కే మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా సహకార అధికారి సీడ్ కార్పొరేషన్ మేనేజర్ రాజీవ్ కుమార్, కరీంనగర్ ప్రాంతీయ మేనేజర్ విష్ణు వర్ధన్ రెడ్డి, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు సబిత, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, విత్తన అధికారులు శ్రీకాంత్, మౌనిక, డీలర్లు, ఎఫ్‌పీఓ మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.